జగనన్న పాలనలో ప్రతి గడపలో సంతోషం



లబ్ధిదారుకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

వెలుగోడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపలో సంతోషం వెల్లివిరిస్తోందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు కొనసాగించారు. ముందుగా సీపీ నగర్‌లో నాయకులు, కార్యకర్తలు, మహిళల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి, లబ్ధిదారులకు బ్రోచర్ అందజేశారు.స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా వాటిని అక్కడే ఉన్న అధికారులకు తెలిపి పరిష్కరించాలని ఆదేశించారు. తమ పాలనలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గమనించాలని ప్రజలను కోరారు. టీడీపీ హయాంలో పాలన తీరు, ప్రస్తుతానికి పోల్చి చూసుకొని ఎవరు మెరుగ్గా, పారదర్శకంగా వ్యవహరించారో గమనించాలన్నారు. కాలనీలోని అంచె లక్ష్మీదేవి భర్త మూడు రోజుల క్రితం ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో ఎమ్మెల్యే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందించి ధైర్యం చెప్పారు. వరి గడ్డివాములు కాలిపోయిన బాధితులకు రూ.20 వేలు,కబడ్డీ పోటీల నిర్వాహణకు రూ.10 వేలు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జయపాల్, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్‌ఖాన్, నాయకులు తిరుపంరెడ్డి, అమీర్ అలీఖాన్, రామ్మోహన్‌రెడ్డి, షంషీర్ అలీ పాల్గొన్నారు.

వేడుకగా ఎమ్మెల్యే ఆర్థర్ జన్మదినం



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

నందికొట్కూరు: ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ జన్మదిన వేడుకలు శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు వైభవంగా నిర్వహించారు. శనివారం పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కర్నూలు సమీపంలోని ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి ఉర్దూ అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమాదేవి, పార్టీ నాయకులు, ప్రసాద్, రాము, బంగారు, ముడియాల రమణారెడ్డి, రాములమ్మ, వెంకటస్వామి, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు వెళ్లి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

పాములపాడు: ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ పుట్టిన రోజు వేడుకలకు మండలం నుంచి ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు కర్నూలుకు తరలి వెళ్లారు. తాండ్రపాడు గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే స్వగృహం వద్ద కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తపల్లి: ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ పుట్టిన రోజు వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా శనివారం కర్నూలులోని ఆయన స్వగృహంలో నిర్వహించారు. పెద్దగుమ్మడాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు తొగట నాగర్జున ప్రసాద్ 50 కేజీల భారీ కేక్‌ను తెచ్చి ఎమ్మెల్యే ఆర్థర్‌తో కట్ చేయించారు. సర్పంచు విజయ్ కుమార్, నాయకులు జీఎండీ రఫీ, జె.రాము, సాయిరాం, పరశురాం, జక్కరయ్య, వీర, సుబ్బన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: మండలంలోని పోతులపాడు గ్రామంలో సర్పంచ్ పల్లె నిర్మలమ్మ అధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు




ఎమ్మెల్యే తొగురు ఆర్థర్   బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నందికొట్కూరు: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్,శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వారు సాక్షితో మాట్లాడారు. నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరాలని, ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

కోటి తలంబ్రాల యజ్ఞానికి నమోదు చేసుకోండి

నంద్యాల(వ్యవసాయం): భద్రాద్రి సీతారాముల కల్యాణంలో తలంబ్రాలకు ఉపయోగించే వడ్లు వలిచేందుకు నిర్వహించే కార్యక్రమం కోటి తలంబ్రాల యజ్ఞం అనే కార్యక్రమం పట్టణంలోని అన్ని రామాలయాల్లో ప్రారంభిస్తున్నట్లు మన ఊరు–మనగుడి, మన బాధ్యత నిర్వాహకులు రాంప్రసాద్, శివకుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలోని కోరుకొండ నుంచి వడ్లు నంద్యాల చేరుకున్నాయని వీటిని వలిచేందుకు హిందూ స్త్రీలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈనెల 16వ తేదీ నుంచి అన్ని రామాలయాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గోటితో వలిచే వడ్లను శ్రీరామ నవమి రోజు భద్రాద్రిలో జరిగే సీతారాముల కల్యాణంలో వినియోగిస్తారని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొనే వారు సెల్: 9440291309, 7013185604 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆనందోత్సాహాల నడుమ 'నూతన' సంబరాలు



కిటకిటలాడుతున్న పూల దుకాణాలు

ఆత్మకూరు: నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికే వేడుకలను ప్రజలు సంబరంగా జరుపుకున్నారు. శనివారం పట్టణంలో మిఠాయిలు, పూల దుకాణాలు, బేకరీలు, కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. అర్ధరాత్రి దాటిన తరువాత హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువత కేరింతలు, బాణా సంచా కాల్చుతూ, కేక్ కట్ చేసి జరుపుకున్న సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకొని ప్రధాన హోటళ్లు, స్వీట్ దుకాణాలు, బేకరీలు ఆఫర్లు ప్రకటించాయి. దీంతో ప్రజలు కొనుగోళ్లకు ఎగబడ్డారు.

పద్ధతి మార్చుకోకపోతే చర్యలు

పగిద్యాల: గ్రామసచివాలయ ఉద్యోగులు పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఎంపీడీఓ వెంకటరమణ హెచ్చరించారు. శనివారం మండలంలోని లక్ష్మాపురం1,2 సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ పనివేళలను తప్పనిసరి పాటించడంతో పాటు బయోమెట్రిక్ హాజరు వేయాలని సూచించారు. సచివాలయ డీడీఓతో సమన్వయం కలిగి పనిచేయాలని ఆదేశించారు. అయితే ఓడీలు పెడితే డీడీఓ దృష్టికి తేవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయని మరోసారి ఇలా జరిగితే చర్యలు తీసుకుంటామని మందలించా రు.అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

నందికొట్కూరు: పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కలిసి కట్టుగా కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని జైకిసాన్ పార్కులో ఏర్పాటు చేసిన మున్సిపల్ సాధారణ సమావేశంలో మున్సిపల్ అభివృద్ధి అజెండాలోని అంశాలను తీర్మానించారు. ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్లు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వైస్ చైర్మన్లు రబ్బానీ, ప్రశాంతి, కమిషనర్ కిషోర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

ఆత్మకూరు: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పట్టణంలోని అవ్వాతాతలకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదివారం పింఛన్లు పంపిణీ చేస్తారని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు చైర్‌పర్సన్‌తో పాటు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు హాజరు కావాలని కోరారు.

నేటి నుంచి పింఛన్ వారోత్సవాలు

నందికొట్కూరు: ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు పట్టణంలోని 14 వార్డు సచివాలయాల పరిధిలో పింఛన్ వారోత్సవాలు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ కిషోర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పింఛన్ మొత్తాన్ని రూ.2,500 నుంచి రూ.2750కు పెంచిందని చెప్పారు.

అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు తగదు



పటేల్ సెంటర్‌లో బైఠాయించిన మాలధారులు

నందికొట్కూరు: తెలంగాణలో అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను శిక్షించాలని అయ్యప్ప మాలధారులు నారాయణస్వామి, అలువాల బాలయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పటేల్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేసి రోడ్డుపై బైఠాయించారు. అంతకు ముందు పలువురు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో జయరాం, ఓంకారమయ్య, శ్రీకాంత్, ఆర్ట్ శ్రీను, భాస్కరరెడ్డి, కృష్ణమూర్తి, ఉపేంద్రారెడ్డి, వెంకటేష్, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

మహానంది: దేవుడి సన్నిధిలో పనిచేయడం అదృష్టమని, పనిచేసిన కాలంలో వచ్చిన గుర్తింపే శాశ్వతంగా ఉంటుందని ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శ్రీశైలం నుంచి బదిలీపై మహానంది దేవస్థానానికి వచ్చిన రసూల్ శనివారం పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈఓ మాట్లాడుతూ విధి నిర్వహణలో చేసిన మంచిపనులే కలకాలం గుర్తుంటాయన్నారు.

142 పింఛన్ల మంజూరు

కొత్తపల్లి: మండలంలో నూతనంగా 142 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీఓ మేరి శనివారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలో పాత పింఛన్లు 4,216 ఉన్నాయని, నూతన పింఛన్లు వీటికి అదనమని చెప్పారు. ఇందులో వృద్ధాప్య 45, వితంతు 72, దివ్యాంగులు 15, ఫిషర్‌మేన్ 8, చర్మకారుల పింఛన్లు 2 ఉన్నాయని వివరించారు.

ఆర్థిక సాయం

మిడుతూరు: ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ పుట్టిన రోజు సందర్భంగా జలకనూరు గ్రామంలో డాక్టర్ మహ్మద్ రఫీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలలకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి హసీనా, మహిళా పోలీసు ఉమాదేవి ఉన్నారు.

చౌకదుకాణాల పరిశీలన

శ్రీశైలంప్రాజెక్ట్: సున్నిపెంటలోని 2, 6వ వార్డుల్లోనున్న చౌక దుకాణాలను ఐటీడీఏ పీఓ రవీంద్రారెడ్డి శనివారం తనిఖీ చేశారు. సమయానికి దుకాణాలు తెరుస్తున్నరా..లేదా అని కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. తూకాలను పరిశీలించారు. తహసీల్దార్ రాజేంద్రసింగ్ ఉన్నారు.